# Department of Zoology
# Outreach Programmes Conducted

1. Awareness Programme on Cyber Security and Woman Safety



## 2. Aids Awareness Programme

# ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేయాలి

**హుజూరాబాద్ పట్టణం, న్యూస్‌టుడే:** ఎయిడ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సర్ఫ రాజ్ అహ్మద్ పేర్కొన్నారు. శనివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ర్యాలీని కలెక్టర్ ప్రారంభించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నిర్మల, డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ పరమేశ్వరాచారి, ఎన్‌ఎస్ఎస్ పీవోలు బండి రాజశేఖర్, జి.పరమేశ్వర్ పాల్గొన్నారు.

**జమ్మికుంట:** అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శనివారం జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ, పీజీ, కళాశాల ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఎయిడ్స్ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. సాయిరాం డిగ్రీ కళాశాలలో ఐఎంఏ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది.

**కమలాపూర్:** కమలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం వలంటీర్ల ఆధ్వర్యంలో శనివారం ఎయిడ్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రిన్సిపల్ సంపత్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీవో రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

**ఇల్లందకుంట(జమ్మికుంట గ్రామీణం):** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఇల్లందకుంట మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలు ఎయిడ్స్ వ్యతిరేక ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యాధికారిణి డాక్టర్ శిరీష సిబ్బంది మోహన్‌రెడ్డి, శ్యామల పాల్గొన్నారు.



ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

**వీణవంక, న్యూస్‌టుడే:** ఎయిడ్స్ దినోత్సవం పురస్కరించుకుని శనివారం వీణవంక జూనియర్ కళాశాల విద్యార్థులు ప్లకార్డులు పట్టుకుని ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండు ఆవరణలో ఎయిడ్స్ దిష్టిబొమ్మ దహనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సదానందం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**హుజూరాబాద్ పట్టణం:** శాతవాహన డిగ్రీ కళాశాలలో స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో శనివారం హెచ్ఈ అశోక్‌కుమార్ ఎయిడ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్పందన సేవా సొసైటీ నిర్వాహకురాలు అనుమాండ్ల శోభారాణి, సంస్థ ప్రతినిధి రాజు, కళాశాల యాజమాన్యం శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.